ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 75 ఆదివారం 16-03-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

# రెండోసారి మళ్లీ నేనే ముఖ్యమంత్రిని

**చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి**
**జర్నలిజం ముసుగులో విషసంస్కృతి**
**సమాజానికి చీడపురుగులా తయారైయ్యారు**
**ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా?**
**వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుంది**
**ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకుంటున్నాం**
**లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుంది**
**మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,మార్చి15:** రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. సంక్షేమ పథకాల లబ్దిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్దిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ది చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిపై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం. తెలంగాణలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వ్యక్తులు జర్నలిస్టులు ఎలా అవుతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. ప్రభుత్వం గుర్తించిన పత్రికలు, మీడియా సంస్థలు, అక్కడ పని చేసే ప్రతినిధులు జర్నలిస్టులా లేకా కుటుంబాలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా అని ప్రశ్నించారు. వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకొని ఉంటున్నామని అన్నారు. లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. గతంలో ఛానల్స్ ఏదో సెటైరిక్ స్టోరీలు వేస్తే వాటిని ఆ ఛానల్స్‌ను కేసీఆర్ ఏడాది పాటు బ్యాన్ చేశారని గుర్తు చేశారు. అలాంటిది తాము ఎవర్నీ ఏమి అనడం లేదని తెలిపారు. కానీ జర్నలిజం ముసుగులో కొందరు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని వాటిని చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. అసలు జర్నలిస్టులు అంటే ఎవరని... వారిని అలా గుర్తింపు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు.

# భానుడు భగభగలు..

**రోజురోజుకూ మండిపోతున్న ఎండలు**
**పలు జిల్లాల్లో 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు**



**హైదరాబాద్,మార్చి15:** తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. భానుడు భగభగలతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. ఇవాళ, రేపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు కీలక ప్రకటన విడుదల చేశాయి. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని.. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్ - యానాంలో ఆగ్నేయ, నైరుతి దిశగా దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి.ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాం:- శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :- శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. తెలంగాణలో కూడా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. శనివారం 8 జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే చాన్స్ ఉంది.. ఈ మేరకు ఆదిలాబాద్, జగిత్యాల, కొమురం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక.. నిన్న కూడా ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, మహబూబ్‌నగర్, మెదక్, రామగుండంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని వెల్లడించింది. రెండు, మూడు రోజుల వరకు రెండు నుంచి నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వేసవి కాలం హడలెత్తిస్తోంది.. ఈసారి ఫిబ్రవరి నుంచే ఫుల్ ఫైర్ మీదున్నాడు భానుడు. ఉదయం తొమ్మిది గంటల నుంచే దంచికొడుతున్నాడు. సాయంత్రమైనా భూమి సెగలు.. పొగలు కక్కుతుందంటే టెంపర్ ఏ స్థాయిలో నమోదవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఇప్పట్నుంచే వణికిస్తున్న ఈ ఎండలకు కొత్తగా యూవీ రేస్.. అదే అతినీలలోహిత కిరణాల ఎఫెక్ట్ కూడా ఉంటుందంటున్నారు

# పల్లాకు పంచ్‌లు..



"అసెంబ్లీ సమీక్షా సమావేశంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి సిఏం రేవంత్ రెడ్డి పై మాట్లాడిన మాటలు, విద్యాశాఖను సమర్థవంతంగా నడిపించలేకపోతున్నారు, నిర్లక్ష్యం చేస్తున్నారు. అని ఆరోపించారు, కౌంటర్ గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తనదైన శైలి లో అసెంబ్లీ సాక్షిగా పల్లారాజేశ్వర్ రెడ్డిని పొగుడుతూ ఇలా మాట్లాడారు.. విద్యా సంస్థలు, నడుపుతున్నారు. చదువుకున్న వారు లెఫ్ట్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చారు,ఇంతో కొంత మంచి మాటలు మాట్లాడితే వాడుకుందాం అనుకున్నాం, కాని ఇంత గుడ్డిగా మాట్లాడుతారా! అని నిప్పులు చెరిగారు, మనిషికో యూనివర్సిటీ, వచ్చినోడికో యూనివర్సిటీ, మొత్తం విద్యను వ్యాపారం చేసారు, పదేళ్లుగా విద్య వ్యవస్థను సర్వ నాశనం చేశారు, ఆ నష్టన్ని పూరించడానికి, మేదావుల తో సమాలోచనచేసి గాడిన పెట్టే ప్రయత్నంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని భారతదేశంలోనే తన మార్క్ చూపించుకునే ప్రయత్నం లో ఉన్నారని,పల్లా ను పల్లెత్త నీయకుండా చేసారు,మీరు అలాంటి ముఖ్య మంత్రి దగ్గర పనిచేశారు కాబట్టి అందరు ఆలా ఉంటారు అనుకోవడం మంచిది కాదంటూ కెసిఆర్ కూడా అర్సు కున్నారు"

## పల్లా గారు! గింత గుడ్డిగా మాట్లాడుతారా! ఊహించలేదు

- **సిఏం రేవంత్ రెడ్డి విద్యాశాఖ నిర్లక్ష్యం చేస్తున్నాని**
- **పల్లా రాజేశ్వర్ రెడ్డి మాటలకు పక్కా కౌంటర్ ఇచ్చిన డిప్యూటీ సిఏం భట్టి**

**మనిషికో యూనివర్సిటీ, వచ్చిన వారికో యూనివర్సిటీ,**

- **మీలా విద్యా వ్యాపారం చేసేలా, దిగజారలేదు - 10ఏళ్ళు గా, విద్యా వ్యవస్త ను నాశనం చేసారు**
- **సి ఏం రేవంత్ రెడ్డి తన మార్క్ ఏమిటో చూపెట్టు కోవడానికే విద్యా శాఖను తనే నిర్వహిస్తున్నారు**
- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..**



**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ మార్చ్ 15:** 10 ఏళ్లుగా విద్యా శాఖను గాలికి వదిలేసి. యూనివర్సిటీలో వీసీ లను నియమించకుండా, డైట్, కాస్మోటిక్ చార్జీలు, టీచర్ల ప్రమోషన్ల ఊసు ఎత్తకుండా, రిక్రూట్మెంట్లను పూర్తిగా ఆపివేసి, ఎస్సీ ఎస్టీ బీసీల పై కపట ప్రేమలు నటించిన మీ మంత్రి ఎక్కడా! మా ముఖ్య మంత్రి ఎక్కడా! అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆకాశానికి ఎత్తుకున్నారు.. కెసిఆర్ ప్రభుత్వ విధానంపై విరుచుకోబడ్డారు..
విద్యా శాఖ పై సీఎం రేవంత్ రెడ్డికి ఉన్న దూరదృష్టిని డిప్యూటీ మాటల్లో... బడుగు బలహీనవర్గాల పిల్లలు ప్రపంచంతో సమానంగా పోటీ పడాలనే లక్ష్యం తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ 58 స్కూల్స్ కు రూపకల్పన చేశారు అందులోనే క్రీడా సాంస్కృతిక వ్యాయమ తదితరుల సౌకర్యాలు ఇండోర్ పద్దతిలో రూప కల్పన చేశారు. పది సంవత్సరాలు బడుగు బలహీన వర్గాల పిల్లల హాస్టల్స్ ను గాలికి వదిలేస్తే.. 40% డైట్ చార్జీలు పెంచారు. 200% ఆడపిల్లలకు కాస్మోటిక్ పెంచడం దేశం లోనే అగ్రగామిగా ప్రభుత్వ విదానాన్ని నిటారుగా నిలిపారు
నగర నడి బొడ్డున ఉన్న మహిళా యూనివర్సిటీ కి వీర నారిమణి చాకలి ఐలమ్మ పేరు పెట్టారని అన్నారు వెంటనే 15 కోట్లు శాంక్షన్ చేసి కొత్తబిల్డింగులు నిర్మాణ చేస్తున్నారని అన్నారు పదేళ్లుగా విద్యావంతులను ఫ్రస్టేషన్ గురిచేసి పదేళ్లుగా డీఎస్సీ వేయకుండా నిర్లక్ష్యం చేసిన కెసిఆర్ కు చెంప పెట్టుగా డీఎస్సీ వేస్తూ 11 వేల మందిని రిక్రూట్ చేసారు, వెంటనే అపాయింట్మెంట్ ఆర్డర్లు చేతికి అందించారు.. ఇంకా ఏమైనా అవసరం ఉంటే తర్వాత అవసరాన్ని బట్టి రిక్రూట్ చేస్తానని యుద్ధ ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకున్నారు. 26 వేల మందికి ప్రమోషన్లు ఇచ్చారు, 36వేల మంది టీచర్లకు ట్రాన్ఫర్స్ అవకాశం కల్పించారు. యూనివర్సిటీ వ్యవస్థను బ్రాష్టు పట్టించి గాలికి వదిలి వదిలేస్తే.. 12వీసీ లను సామాజిక సమీకరణాలను జోడిస్తూ నియామకం చేపట్టాం అన్నారు. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీకి దళిత వీసీ ని నియమించిన ఘనత సిఏం రేవంత్ రెడ్డిది అన్నారు, నిజం నిలకడగా తెలిస్తే అబద్ధం ఊరేగుద్ది అన్నట్లుగా అర్ధం లేని అబద్దాలకు నిజాలతో నిగ్గు తేల్చరు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

## హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి15:**
కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్ల సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు.


## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**
**స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం**

**హైదరాబాద్,మార్చి15:** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తది ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని చూస్తున్నారని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు.

# సహ చట్టం దరఖాస్తుకు స్పందించిన ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ

## అవినీతి ఆరోపణలు ఉండడంతో ఎస్ఆర్ అందించిన పౌర సమాచార అధికారి



స"హ" చట్టం దరఖాస్తుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యశాఖ అధికారులు వెల్లడించి న ప్రభుత్వ ఉద్యోగి సర్వీసు పుస్తకం

**తొలిసమయం, భద్రాద్రి కొత్తగూడెం మార్చి 15 :**
సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వ ఉద్యోగులు సర్వీసు పుస్తకాన్ని ఇవ్వాలా వద్దా ? అనే విషయంలో రాష్ట్రాల సమాచార కమీషన్లు, ఉన్నత న్యాయస్థానాల నిర్ణయాలపై సమాచార హక్కు కార్యకర్తల్లో రకరకాల సందేహాలు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఒక ప్రభుత్వ ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకాన్ని సమాచార హక్కు చట్టం క్రింద ఇవ్వాలా వద్దా అనే ఖచ్చితమైన సమాధానం ఇప్పటివరకూ ఎవ్వరూ ఇవ్వలేదనే చెప్పవచ్చు. అయితే ఒక ప్రభుత్వ ఉద్యోగి అవినీతికి పాల్పడినప్పుడు సర్వీసు పుస్తకంతో దానికి సంబంధించిన ప్రత్యక్ష సంబంధం ఉన్నప్పుడు ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకాన్ని సమాచార హక్కు చట్టం క్రింద అందివ్వడానికి సందేహించాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిరూపించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక సమాచార కార్యకర్త వేసిన దరఖాస్తు విషయంలో అనేక తర్జన భర్జనల అనంతరం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకాన్ని అందించారు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు. ఈ నిర్ణయం సమాచార హక్కు కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**తెలంగాణ నుండి ఆంధ్రాకు కలిసిన అవినీతి లింకు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంటుగా విధుల్లో చేరిన ఒక ఉద్యోగికి సంబంధించి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడంలో తీవ్రమైన అవినీతి జరిగిందని ఖమ్మం జిల్లాకు చెందిన కేసాగాని శంకర్ అనే సమాచార కార్యకర్త భద్రాద్రి మరియు ఖమ్మం జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశాడు. అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంటుగా విధుల్లో చేరిన ఉద్యోగి, తాను ఉద్యోగం పొందడానికి తప్పుడు కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించినట్లు స్పష్టంగా తేలింది. తన తండ్రి మరణించినప్పటికి పినతల్లి కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరు సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ సూపర్వైజర్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తోంది. కానీ ఆమె ఇద్దరు పిల్లలను కూడా తన కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రంలో చేర్చి వారికి తానే ఆధారం అయినట్లు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖకు పంగనామాలు పెట్టాడు. అయితే ఈ వివరాలు బయటకు వచ్చిన తర్వాత కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం విశేషం.

**సీనియర్ యాక్టివిస్టుల సలహాలతో పట్టు వదలని ప్రయాణం**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంటుగా విధుల్లో చేరిన ఉద్యోగి తన పినతల్లి ఇద్దరు పిల్లలను కూడా తన తోడబుట్టిన వారీగా చూపిస్తూ అధికారులను మోసం చేసి ఉద్యోగం సంపాదించాడు. అయితే ఈ విషయం ఉన్నతాధికారులకు సైతం తెలిసే జరిగిందని ఆ శాఖలోని కొందరు ఉద్యోగులు మాట్లాడుకుంటున్నారు. దీంతో కేసాగాని శంకర్ సదరు ఉద్యోగి యొక్క మూలాలను శోధించడం మొదలుపెట్టాడు. తెలంగాణకు చెందిన సీనియర్ యాక్టివిస్టు గంగాధర కిశోర్ కుమార్ ని సంప్రదించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరు సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ సూపర్వైజర్ గా ఉద్యోగం చేస్తున్న సదరు ఉద్యోగి యొక్క పినతల్లి సర్వీసు పుస్తకాన్ని గురించి సమాచార హక్కు చట్టం కింద జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు దరఖాస్తు చేశాడు. గతంలో కేంద్ర సమాచార కమిషన్ సర్వీసు పుస్తకంపై వెలువరించిన తీర్పులు చూపిస్తూ అధికారులను ఒప్పించడంతో కొన్ని రోజుల తర్జన భర్జనల తర్వాత ఎట్టకేలకు అధికారులు ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకాన్ని ఇవ్వడానికి అంగీకరించారు. పక్క రాష్ట్రం నుండి ఉద్యోగి సర్వీసు పుస్తకాన్ని సైతం వెలుగులోకి తెచ్చిన కేసాగాని శంకర్ కు స్వరాష్ట్రంలో మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసినందుకు చేస్తున్న ఉద్యోగం నుండి అన్యాయంగా ఉద్వాసన పలికారు అధికారులు. అంతమాత్రమే కాకుండా తప్పుడు కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు.

**తప్పుల తడకగా సర్వీసు పుస్తకం?**


సమాచార హక్కు చట్టం సీనియర్ కార్యకర్త గంగాధర కిశోర్ కుమార్ తో కేశగాని శంకర్(దాచిన చిత్రం)

ఎంతో కష్టపడి సాధించిన సర్వీసు పుస్తకాన్ని పరిశీలిస్తే సదరు మహిళా ఉద్యోగి తనకు సంబంధించి అతి ముఖ్యమైన వివరాలను తన ఎస్.ఆర్ లో నమోదు కాకుండా అధికారులను బోల్తా కొట్టించినట్లు తెలుస్తుంది. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖలో కారుణ్య నియామకం పొందిన జూనియర్ అసిస్టెంట్ యొక్క కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రంలో తన ఇద్దరు పిల్లల వివరాలు ఉండగా, తన సర్వీసు పుస్తకంలో మాత్రం పిల్లల వివరాలు లేవు. కానీ రెండు సార్లు, అంటే 1998 సంవత్సరంలో ఒకసారి, 2000 సంవత్సరంలో మరొకసారి నాలుగు నెలల చొప్పున ప్రసూతి సెలవులు తీసుకున్న వివరాలు నమోదై ఉన్నాయి. అంతేకాకుండా 2003 లో ఒక ఆత్మహత్య ప్రేరేపిత కేసులో నాలుగు నెలలు వరంగల్ సెంట్రల్ జైలుకు వెళ్లిన వివరాలు కూడా సర్వీసు పుస్తకంలో నమోదు కాకుండా అధికారులను మేనేజ్ చేసినట్లు తెలుస్తుంది. నామిని వివరాలు, ఉద్యోగి యొక్క ఎంప్లాయ్ ఐడి తదితర అంశాలు లేవు. అతి ముఖ్యమైన అంశాలు నమోదు కాకుండా ఇన్నేళ్ళు మేనేజ్ చేస్తూ వచ్చిన ఉద్యోగి సమాచార హక్కు చట్టానికి దొరికిపోయింది. సర్వీసు పుస్తకాన్ని పరిశీలించిన అధికారులు సైతం ముక్కున వేలేసుకున్నారు. మరోవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంటుగా విధుల్లో చేరిన ఉద్యోగి తాను ఉద్యోగం సంపాదించడానికి తన కన్నతల్లి మరణాన్ని కూడా అవకాశంగా వాడుకున్నాడు. తన తల్లి మరణించింది 1997 లో ఉమ్మడి ఖమ్మం జిల్లా కుక్కునూరు మండలం కొండపల్లి గ్రామంలో ఐతే, మరణ ధృవీకరణ పత్రాన్ని మాత్రం 2004 జులై 19లో మరణించినట్లు తోటపల్లి గ్రామం నుండి, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాన్ని భద్రాచలం వి.ఆర్ఓ. తో సర్టిఫై చేయించి భద్రాచలం మండల తహసీల్దార్ కార్యాలయం నుండి సంపాదించాడు. ఈ మాయాజాలంలో కొన్ని పత్రాలు నఖిలీవి కాగా మరికొన్ని లంచాలకు అలవాటు పడ్డ అవినీతిపరులైన అధికారులు ఇచ్చినవి. వైద్య శాఖలో ఇంత భారీ స్థాయిలో అవినీతి జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే శాఖలో మరి కొంతమంది కూడా తప్పుడు విద్యార్హత పత్రాలతో ఉద్యోగాలు సంపాధించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఉన్నతాధికారుల సహాయ సహకారాలు ఉండడంతో అక్రమార్కులు నిర్భయంగా తిరుగుతున్నారు.

# జర్నలిస్టులకు అక్రెడిటేషన్‌ల విషయములో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్**
**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ**
**టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం**



**తొలిసమయం హనుమకొండ మార్చి 15**
రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఖచ్చితంగా అక్రెడిటేషన్ కార్డులు దక్కేలా తమ సంఘం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీ యూ డ బ్ల్యూ జ్జే – ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాల టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విరాహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ల విషయములో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వెలువడిన అక్రెడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు హై కోర్టును ఆశ్రయించి దానిని రద్దు చేస్తూ ఆర్డర్ తెచ్చారని, దీంతో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులతో కూడిన కమిటీ నాలుగైదు సార్లు సమావేశమై కొత్త నియమ నిబంధనలను రూపొందించిందని, ఈ నేపథ్యంలోనే అక్రెడిటేషన్ జారీలో జాప్యం జరుగుతున్నట్లు విరాహత్ అలీ స్పష్టం చేశారు.

**టీయూడబ్ల్యూజే ను పటిష్ఠం చేయాలి - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ**
జిల్లాల్లో నిర్మాణ పరంగా టీయూడబ్ల్యూజే ను పటిష్ఠం చేయాలని సూచించారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం.రాంచందర్, హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు దాసరి క్రిష్టా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి.వేణు మాధవ్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రెండు జిల్లాల ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**



**తొలి సమయం తొర్రూరు మార్చి 15** పెద్దవంగర మండలం అవుతాపురంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి శ్రీనివాస్ అన్న కొడుకు, మండల మాజీ ఎంపీపీ కల్పన రాజు కోడలు తొటకూరి బాలకృష్ణ–అశ్విని వివాహ మహోత్సవం లో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా వారిద్దరూ నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వివాహ జీవితం ఆనందంగా కొనసాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్తజంటకు శుభాశీస్సులు అందజేశారు..

# పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై పునరాలోచించాలి

**ఆర్యవైశ్య రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండారు రాజా**



**తొలి సమయం తొర్రూరు మార్చ్ 15**
తెలంగాణ అసెంబ్లీలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మారుస్తూ సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బండారు రాజా శనివారం ఒక ప్రకటనలో స్పందించారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన ఆ మహానుభావుని పేరు మారుస్తూ అసెంబ్లీలో సవరణ చేసి బిల్లు పెట్టడంపై ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి బిల్లు ఆమోదం ను ఉపసహరించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి యధావిధంగా తెలుగు యూనివర్సిటీ కి పొట్టి రాములు పేరు ఉండే విధంగానే కృషి చేయాలన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ను ఖండిస్తూ**
**భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ,**



**తొలి సమయం మహబూబాబాద్ మార్చ్ 15**
భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్బిమాజీబి పార్లమెంట్ సభ్యులు కవితబిమాలోత్ ఆదేశాల మేరకు అసెంబ్లీ సాక్షిగా ప్రజల తరఫున ప్రశ్నించిన ప్రజా గొంతుక మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను తీవ్రంగా ఖండిస్తూ,కాంగ్రెస్ నియంతృత్వ వైఖరిని ఖండిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో ధర్నా నిర్వహించి , రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులుజగదీష్ రెడ్డి సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలంటూ డిమాండ్ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు కార్యక్రమంలోభారాస నాయకులు మర్నేని వెంకన్న, తెల్ల శ్రీనివాస్,లునవత్ అశోక్,జెర్రిపోతుల వెంకన్న గౌడ్,నాయిని రంజిత్ ,మర్నేని రఘు,ఎండి సలీం దాసరి రవిష్ నీలేష్ రాయ్ బొడ లక్ష్మణ్ ,మానాది రాజేష్,బాణోత్ రాము నాయక్ పుచ్చకాయల రామకృష్ణ దాము నాయక్ ప్రసాద్ ,అమీర్ ఖాన్ ,అంజి ,ప్రశాంత్ నవీన్ ,ఉదయ్ ,అజయ్,మురళి ,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**తొలి సమయం వరంగల్, మార్చి 15**





వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏఐఎంఐఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె. వీరబ్రహ్మాచారి**

**వ్యవసాయ, సాగునీటి పారుదల శాఖ అధికారులతో కలిసి సాగునీరుపై సమీక్ష సమావేశం**

**ప్రణాళిక ప్రకారం ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**



**తొలిసమయం మహబూబాబాద్ మార్చి 15**
జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సాగునీరు అందించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి అన్నారు, శనివారం అదనపు కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్ లో వ్యవసాయ, సాగునీటి పారుదల శాఖ అధికారులతో కలిసి సాగునీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి సరఫరా కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు, కొన్ని కొన్ని చోట్ల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు, జిల్లాలోని కెనాల్స్,బోర్ వెల్స్, ఇతర సాగునీటి వనరులను సంరక్షించాలని, సాగునీరు సరఫరా లో రైతులకు రైతులకు మధ్య కొన్నిచోట్ల ఘర్షణలు జరుగుతున్నాయని అలాంటి సంఘటనలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, ప్రస్తుతం జిల్లాలో సాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేవని రానున్న రోజుల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక బృందాలు నిత్యం అందుబాటు ఉంటు వాటర్ సోర్సెస్లను పరిశీలిస్తూఉండాలని సూచించారు,ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఇరిగేషన్ ఎస్ఈ స్వర్గం నరసింహారావు, ఇరిగేషన్ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**పైలెట్ ప్రాజెక్టు కింద నేటి నుండి జిల్లాలోని 11 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం**

**వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా బోధనను ప్రారంభించిన కలెక్టర్**



**తొలిసమయం వరంగల్ మార్చి 15**
ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు వరంగల్ జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**10వ తరగతిలో పది కి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తా: కలెక్టర్**
పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తానని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్టోర్ రూమ్ లో సరుకులను బియ్యాన్ని పరిశీలించి సక్రమంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని తెలుసుకొని మధ్యాహ్నాం అందించిన భోజనాన్ని, అందిస్తున్న ఆరోగ్య పాల ప్యాకేట్ గడువు తేదీలను పరిశీలించి తాజావి ఎప్పడికవుడు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయకపోవడం, నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ భవనంలోని కిటికీలకు వెంటనె మెష్ లు ఏర్పాటు చేయాలని, నిర్వహణ సక్రమంగా చేస్తూ మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. అంగన్వాడి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (144) సెక్షన్ అమలు**

**ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు 9492585375,**

**తొలిసమయం మహబూబాబాద్ మార్చి 15**
జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు.శనివారం నాడు, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ , సంబందిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (46) సెంటర్లలో బాయ్స్ (4189), గర్ల్స్ (4005), మొత్తం (8194) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. అలాగే ఎక్కడా కూడా మాస్ కపింగ్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. అలాగే 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్‌లో మాత్రమే పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు ఏఎస్ఐలు, ఒక సబ్ సెంట్రీతో బందోబస్తు నిర్వహించాల న్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఇద్దరు ఆశాలను నియమించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు వచ్చే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు.హాల్ టికెట్ల డౌన్లోడ్ విషయం, సెంటర్ల



వివరాలు తదితర అంశాల కోసం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, నెంబర్, 9492585375, లకు సంప్రదించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డేఒ గణేష్, డీఈఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, . డిపి.ఓ హరిప్రసాద్, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, మహబూబాబాద్, తొర్రూర్ మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, రవీందర్,డిపోస్టల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## పసుపు ధరలు పెంచి
# రైతులను ఆదుకోండి

**కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ**

**హైదరాబాద్,మార్చి15:** పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. ¬

# వర్గీకరణ జరిగాకనే ఉద్యోగ నియామకం చేపట్టాలి

**ఎమ్మార్పియస్ మండల కమిటీ అధ్యక్షులు సోమారపు లింగయ్య మాదిగ**




**తొలి సమయం, దంతాల పల్లి మర్చి 15:**
దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేసాకనే అన్ని రకాల ఉద్యోగాల ప్రక్రియ జరగాలని దంతాలపల్లి మండల ఎంఆర్పిఎస్ కమిటీ అధ్యక్షులు సోమారపు లింగయ్య మాదిగ డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం చేయక ముందే గ్రూప్స్ పరీక్షల ఫలితాలు విడుదల చెయ్యడాన్ని నిరసిస్తూ మండలం కేంద్రం లో ఎమ్మార్పి ఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా లింగయ్య మాదిగ మాట్లాడుతూ.. మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో దంతాలపల్లి మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షడు సోమారపు లింగయ్య మాదిగ, సోమారపు భార్గవ్, సోమరపు వెంకన్న, సోమారపు మహేందర్, కమలాకరు, నెమ్మది వెంకన్న, మిడతపల్లి హరీష్ , సోమారపు రామచంద్రు, సోమారపు యాకసైలు, ధర్మారపు వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**



**తొలి సమయం దంతాలపల్లి మార్చి 15**
దంతాలపల్లి మండల కేంద్రంలో సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ సందర్భంగా దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొర్రూర్ ఏఎంసి వైస్ చైర్మన్ బట్టు నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి గుడి నుండి కోరిపల్లి బిక్షం ఇల్లు, గన్న సోమయ్య ఇంటి వరకు ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్ ద్వారా సిసి రోడ్లు పోయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తోరూర్ ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము వాసు, మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న, పొన్నేటి బాలాజీ, రవి, వీరన్న, సుతారప్ కృష్ణయ్య, సంపత్, అనిల్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజలాలపై చర్చకు సిద్ధమా?

**బీఆరెస్ మార్చురీలో ఉందని అన్నాను**

**కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం**

**రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా మండలిలో బీఆర్ఎస్ వాకౌట్**

**గుత్తా సుఖేందర్‌రెడ్డి తాతా మధుపై అసహనం**

**గుత్తా తీరును తప్పుపట్టిన ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్,మార్చి15:** గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడిన రేవంత్ రెడ్డి చాలా అంశాలపై స్పందించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను ఓడించిన ప్రజలే తప్పు చేశారని బీఅరెస్ నేతలు అంటున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలను తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు వాళ్ల స్టేచర్‌పైన ఉన్న ఆలోచన తెలంగాణ ఫ్యూచర్ పైన లేదా అని నిలదీశారు.ప్రజలు ఇచ్చిన తీర్పుతో బీఆరెస్ మార్చురీలో ఉందని తాను మాట్లాడినట్టు వివరణ ఇచ్చారు. దాన్ని కేసీఆర్‌ను అన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి మాటలు కేసీఆర్‌ను అనేంత కుంచిత బుద్ధి తనకు లేదన్నారు. కేసీఆర్ 100 సంవత్సరాలు ఆరోగ్యంతో బతకాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కేసీఆర్ ప్రతిపక్షంలో అక్కడ అలాగే ఉండాలి.. మేం అధికారపక్షంలో ఇక్కడ ఇలాగే ఉంటామని అభిప్రాయపడ్డారు. కెసీఆర్ సభలో ఉండి వారి అనుభవంతో సూచనలు ఇస్తే వాటిని తీసుకోవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు రేవంత్. నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పుకుంటున్నవాళ్ళు పదేళ్లలో ఎందుకు ఉద్యోగాలను భర్తీ చేయలేదని ప్రశ్నించారు. దేశ చరిత్రలోనే 57,924 ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. వాళ్ల హయాంలో 22.9 శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను %% 18.1 శాతానికి తగ్గించిన చరిత్ర తమదని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్ని యూనివర్శిటీ వీసీల నియామకం సామాజిక వర్గాల వారిగా ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేశామన్నారు. వీసీ లిస్టు తీద్దాం.. మేం సామాజిక న్యాయం చేసింది నిజమో కాదో చూద్దామన్నారు. విలాసవంతమైన జీవితాలకు భంగం కలిగించానని వాళ్లకు కోపం ఉండొచ్చన్నారు రేవంత్. కానీ కుల దురహంకారం ప్రదర్శించడం న్యాయమా? అని ప్రశ్నించారు. గవర్నర్, స్పీకర్‌లను గౌరవించరు ఏకవచనంతో సంభోదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని సమర్థించుకుంటూ ధర్నాలు చేస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లు.. దావత్‌లు ఇచ్చే దోస్తులేనా బీఆరెస్‌కు కావాల్సిందీ అని నిలదీశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆరెస్‌కు పట్టదా అని ఆందోళన వ్యక్తం చేశారు.

## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం మార్చి 15**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా రూపకల్పన మరియు ఓటరు జాబితా సంబంధిత ఫారాలు 6,7 మరియు 8 లపై రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీ లు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని, బూత్ లెవెల్ ఏజెంట్లు జాబితా పార్టీ జిల్లా ఇంచార్జ్ ధ్రువీకరణ చేసి అందించాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూతులు, ఓటరు జాబితాలో ఏదైనా సమస్యలు ఉంటే సూచించాలని వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో నూతన ఓటరు నమోదు, తప్పుల సవరణ, ఓటర్ తొలగింపు తదితర అంశాలపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన అవసరమని ఆయన తెలిపారు. ఫామ్ 6 దరఖాస్తు ద్వారా నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫామ్ 7 ద్వారా తొలగింపు, అభ్యంతరాలు పై దరఖాస్తు చేసుకోవచ్చని, వచ్చిన దరఖాస్తులను బి ఎల్ వో లు విచారణ చేపట్టి, నోటీసులు జారీ చేసిన తర్వాత మాత్రమే తొలగింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఫామ్ 8 ద్వారా తప్పుల సవరణ, ఫోటో మార్పు, ఓట్ షిఫ్టింగ్ తదితర సేవలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఫామ్ 6,7 మరియు 8 లలో 19,514 దరఖాస్తులు రాగా అందులో 10944 దరఖాస్తులు పరిష్కరించబడ్డాయని,1,310 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని మరియు 7,260 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఓటర్లు నూతన ఓటు హక్కు రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు తదితర సేవలకు ఎక్కడకు తిరిగే అవసరం లేకుండా బిఎల్ఓ యాప్ ద్వారా అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని, రాజకీయ పార్టీ నాయకులకు వచ్చే శనివారం బి ఎల్ ఓ యాప్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్, నేషనల్ కాంగ్రెస్, బి ఆర్ యస్ , బిజెపి,సిపిఐ మరియు సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చెత్త పేరుకుపోయిన భద్రాచలం ప్రయాణ ప్రాంగణము (బస్టాండ్)


**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం మార్చి 15**



భద్రాచలం ప్రయాణికులకు ఇబ్బందికరంగా దుర్వాసనలు వెదజల్లుతూ ఎన్నో రోగాలకు నిలయమైన భద్రాచలం బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం జాతీయ మానవ హక్కుల సంఘం భద్రాచలం నిత్యం వేలాదిమంది ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రాంతం ఎన్నో ప్రదేశాల నుంచి ఎన్నో రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం బ్రతుకుతెరువు కోసం మరియు పుణ్యక్షేత్రమైన భద్రాద్రి రాముడి దర్శనం కోసం నిత్యం వేలాదిమంది ప్రయాణిస్తూ ఉన్న ఈ భద్రాచలం ప్రయాణ ప్రాంగణం బస్టాండ్లో చెత్త పేరుకుపోయి దుర్వాసనను వెదజల్లుతూ ఉన్నాయి, సరైన సౌకర్యాలు లేక ఎంతో మంది ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు ఇదిలా ఉండగా ఫ్రీ బస్ సౌకర్యం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావడంతో నిత్యం కడకల్లాడుతూ వేలాదిమంది ప్రయాణికులతో ఉన్న మన భద్రాచలంలో ఎంతో ప్రాముఖ్యత ఉన్న భద్రాచలం ప్రయాణ ప్రాంగణం బస్టాండ్ ఈ విధంగా ఉండటం చాలా దౌర్భాగ్యమైన పరిస్థితికి నిదర్శనం, నిత్యం ప్రయాణికులతో పాటు బస్సు డ్రైవర్లు మరియు కండక్టర్లు డిపో మేనేజర్ సైతం ఆ ప్రాంగణంలో ఉంటూనే ఉన్నా ఏమాత్రం నిమ్మక నీరెత్తునట్టుగా వ్యవహరిస్తున్న పరిస్థితులు కనబడుతున్నాయి, ఇది పూర్తిగా పర్యవేక్షణ లోపం కింద పరిగణలోకి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము, వచ్చే నెలలో భద్రాచలంలో ప్రాముఖ్యత కలిగిన శ్రీరామనవమి సందర్భంగా దీన్ని ప్రత్యేక శ్రద్ధతో భద్రాచలం ఐటిడిఏ పిఓ, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ, మరియు భద్రాచలం ఏ.ఎస్పి, పర్యవేక్షణలోకి తీసుకొని సరైన సౌకర్యాలతో భద్రాచలానికి శ్రీరామనవమి దర్శనానికి రాబోతున్న భక్తులకు మరియు అధికారులకు మరియు రాజకీయ నాయకులకు అందరికీ అనువన విధంగా ఉండాలని అదే విధంగా ఎల్లప్పుడూ ఉంచేలా పర్యవేక్షణలో చూడాలని కోరుతున్నాము, కావున భద్రాచలం బస్టాండ్ డిపో మేనేజర్ కి మరియు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి జాతీయ మానవ హక్కుల సంఘం విన్నపం ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి గుజ్జుల, పొద్దుటూరి ప్రేమ్ సాయి, గుగులోతు బాబు, బానావత్ వంశీ తేజ్.

# వేసవి కాలం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.జి .మురళీధర్



**తొలిసమయం మహబూబాబాద్ మార్చి 15**

రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నదున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు "వడదెబ్బకు" గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.జి .మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. లక్షణాలు: వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స: వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలి. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.

**జాగ్రత్తలు:**

వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.గమనిక: ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది

### మండల విద్యాశాఖ అధికారి జగన్



**తొలిసమయం, ఇల్లందు.టేకులపల్లి, మార్చి 15:**

బాల్యం నుంచే పిల్లలు వారి భవిష్యత్తు గురించి కలలు కంటారని, ఆ కలలను సాకారం చేయాల్సిన బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలని టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి జగన్ అన్నారు. ఈరోజు బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఎన్నో రీతుల్లో పిల్లలు తమ భవిష్యత్తు కలలను సాకారం చేసుకునే ఆలోచనలను ఆచరణ సాధ్యం చేస్తూ, వారు ఏమి కావాలనుకుంటున్నారో ఆ ఫ్యాన్సీ డ్రస్సులను ధరించి సమావేశానికి హాజరయ్యారు. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలు తమ భవిష్యత్తు గురించి ఫ్యాన్సీ డ్రెస్సులు ధరించి చెప్పుకున్నారు.డాక్టర్ లు గా, కలెక్టర్ లు గా, టీచర్స్ గా, రైతులు గా, పోలీస్ లు గా వివిధ రంగాల్లో స్థిరపడి సమాజానికి సేవ చేస్తాము అనీ విద్యార్థులు చెప్పారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ జగన్ మాట్లాడుతూ తాను కూడా జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, ఉన్నత విద్యను అభ్యసించానని, ఉన్నత చదువులు చదివి ఈరోజు ఈ స్థాయికి వచ్చాను అన్నారు. పిల్లల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా తల్లిదండ్రులు వారికి అండగా నిలిచి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వారిని ముందుకు నడిపించాలని సూచించారు. అప్పుడే సమాజంలో ఉత్తమ పౌరులు తయారవుతారు అన్నారు. ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ హారిక, ప్రముఖ న్యాయవాది అడపాల మహాలక్ష్మి, టేకులపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ భాస్కర్, బొమ్మనపల్లికి చెందిన ప్రముఖ రైతు నారందాసు బిక్షమయ్య లు తమ స్వీయ అనుభవాలను, తాము జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్లు, అయినప్పటికీ వాళ్ళు ఆయా,రంగాల్లో స్థిరపడిన తీరు తీరుతెన్నులను పిల్లలకు తల్లిదండ్రులకు విశదీకరించారు. హెచ్.ఎం, ఎం.జ్యోతిరాణి సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పొగాకు లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం మంగీలాల్, టీచర్స్ జర్పుల పద్మ, నీరజ షారోన్, సీఆర్పీ అబ్బయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థులు వివిధ అంశాలలో కనబర్చిన ప్రతిభ కు గుర్తుగా సర్టిఫికెట్ లు బహుమతులు అందజేశారు.

### జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారమే

# డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు చెల్లించాలి

**- ఎస్టిఓలో తిరస్కరించిన బిల్లులను ఆమోదింపజేయాలి - సిఐటియు ఆధ్వర్యంలో డైలీ వేజ్ వర్కర్ల ఆందోళన**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం మార్చి 17**

మార్చి 17నుంచి నిరవధిక సమ్మె చేస్తామని ప్రకటించిన సిఐటియు డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ప్రకారమే డైలీ వేజ్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలని అదేవిధంగా యస్ టి ఒ లో తిరస్కరణకు గురైన జీతాల బిల్లును వెంటనే ఆమోదింప చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్ల జీతాల బిల్లు భద్రాచలం ఎస్ టి ఓ లో తిరస్కరణకు గురి కావడంతో సిఐటియు ఆధ్వర్యంలో ఎస్టీవో సుభద్ర ని కలిసి బిల్లు పాస్ అయ్యే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎస్టిఓ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ ప్రకారం చేసిన బిల్లును తిరస్కరించామని జీవో 64 ప్రకారం బిల్లు పంపిస్తే ఆమోదం తెలుపుతామని పేర్కొన్నారు. లేదంటే జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారం వేతనాలు చెల్లింపుకు సంబంధించి బిల్లు పాస్ చేయడం మూలాన భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే సమస్యలకు బాధ్యత వహిస్తామని ఐటిడిఏ డిడి కార్యాలయం నుండి డిక్లరేషన్ ఇస్తే బిల్ ఆమోదిస్తామని ఎస్టీవో తెలిపారు. దీంతో ఐటీడీఎ వద్దకు చేరుకున్న డైలీ వేజ్ వర్కర్లు డిడిని సంప్రదించి ఎస్ టి ఓ చెప్పిన విషయాన్ని డీడీ దృష్టికి తీసుకెళ్లగా డి డి ఐ టి డి ఏ వారు ఒక లేఖను భద్రాచలం %ూబూ%కార్యాలయానికి పంపించారు. ఆ లేక భద్రాచలం ఎస్ టి ఓ అధికారులు కోరిన విధంగా లేని కారణంగా దాన్ని కూడా %ూబూ%అధికారులు తిరస్కరించారు. దీంతో ఐటీడీఏ వద్ద డైలీ వేజ్ వర్కర్లు ధర్నా నిర్వహించారు .ఈ విషయంపై స్పందించిన ఐటీడీఏ డిడి డైలీ వర్కర్ల తోటి మాట్లాడుతూ ధర్నాను విరమించాలని సోమవారం ఐటీడీఏ పీవో తోటి సంప్రదించి ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపుతామని విజ్ఞప్తి చేశారు. అయితే జీతాల సమస్య మీద గత కొంతకాలంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్%జ×ుఖ% సోమవారం నుండి అనగా మార్చి 17 నుండి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించుకున్నది. ఇప్పటికే ఐటిడిఎ అధికారులకు హెచ్ఎంలు వార్డెన్ లకు సమ్మె నోటీసు ఇచ్చినందున సోమవారం నుండి సమ్మె యదావిధిగా కొనసాగుతుందని నాయకులు తెలియజేశారు. సోమవారం



ఐటీడీఏ పీవో తో సంప్రదింపులు జరపటానికి యూనియన్ నాయకత్వం హాజరవుతుందనిఐటీడీఏ డి డి కి తెలిపారు. చర్చల ప్రక్రియ ద్వారా సమస్య పరిష్కారమై కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారం వేతనాల బిల్లు పాసై ఎస్టీఓలోఆమోదం పొందితే అప్పటికప్పుడు సమ్మెను విరమిస్తామని లేదంటే సమ్మె యథావిధిగా కొనసాగుతుందని సిఐటియు డైలీ వర్కర్స్ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు.జివో64 రద్దు చేయాలని ఈ జీవో 64 వల్ల డైలీ వేజ్ వర్కర్ల జీతం 26 వేల రూపాయల నుండి 11700కు తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జీవ 64 రద్దుచేసి జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ప్రకారం డైలీ వేజ్ వర్కర్లు పొందుతున్న వేతనాలకు చట్టబద్ధత కల్పించాలని సిఐటియు డిమాండ్ చేసింది. లేనియెడల సమ్మె పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నది. సోమవారం లోపు సమస్య పరిష్కారానికి అన్ని విధాలుగా ఐటిడి అధికారులు చర్యలు తీసుకోవాలని లేకపోతే సమ్మె జరుగుతుందని సిఐటియు డైలీ రోజు వర్కర్స్ యూనియన్ స్పష్టం చేసింది. ఆందోళన పోరాటంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి ,ఎస్ టి ఓ కార్యాలయంలో జరిగిన సంప్రదింపులు కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి లక్ష్మీనారాయణ, బందు వెంకటేశ్వర్లు. ఐటిడిఏవద్ద జరిగిన ధర్నాలో డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కౌసల్య, రాధా మంగమ్మ ,ముసలయ్య సరోజిని ,సమ్మక్క, పాపయ్య ఈశ్వర్, కుమారి, పద్మ, లక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101